భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

13, జనవరి 2026, మంగళవారం | భారత్ సమాచార్

# పండుగను సంతోషంగా జరుపుకోవాలి: కలెక్టర్ రాహుల్ రాజ్



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హిందువులు జరుపుకునే పండుగల్లో అతి పెద్ద పండగ సంక్రాంతి అని, ఈ పండగను మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమగా మూడు రోజులు జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందుడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అభిలషించారు. ప్రతి కుటుంబం భోగి భాగ్యాలతో వెలుగొందాలని, భోగి మంటలు, వెచ్చటి వెలుగులు, పరిపూర్ణ మైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, కనుమ కాంతులతో పల్లె సీమలు, పశు సంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

© 2026 Bharath Samachar